# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం
11 డిసెంబర్
2025




# చేతులు కలిపితే ఉద్యోగం పోయినట్టే!.



**ఎన్నికల సమయాల్లో కఠిన నిబంధనలు**

**నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

**పాలేరు డిసెంబర్ 10 ( నినాదం) :** ఎన్నికల జరిగే సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుంది.దీని ఉద్దేశం ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తున్నట్లు లెక్క. అయితే కొందరు ఉద్యోగులు తెలియని తనం,అత్యుత్సాహం తో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో కర చాలనం చేయడం,సన్నిహితంగా ఉండడం చేస్తుంచారు. ఇదీ చాలా పెద్ద తప్పని ఎన్నికల సంఘం చెబుతోంది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఉద్యోగం ఊడిపోయే,ప్రమాదముందని హెచ్చరిస్తోంది.

**కరచాలనం ఎందుకు చేయకూడదు?**
ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘం కింద పనిచేస్తారు. ఉద్యోగులు ఒక అభ్యర్థికి బహిరంగంగా కరచాలనం చేయడం, సన్నిహితంగా ఉండడం ద్వారా ఆ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నారనే లేదా అనుకూలంగా ఉన్నారనే భావన ప్రజల్లో కలుగుతుంది.దీంతో ఎన్నికల ప్రక్రియపై విశ్వసనీయత సన్నగిల్లే అవకాశం ఉంది.

ప్రవర్తనా నియమావళి
**ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత.. ప్రవర్తన**
ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థికి షేక్ హ్యాండ్ ఇస్తున్న పోలీసు అధికారి నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలు లోకి వస్తుంది.ఈ సమయంలో ప్రభుత్వ అధికారులు ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులతో,రాజకీయ పార్టీల ప్రతినిధులతో అనవసరమైన సాన్నిహిత్యాన్ని ప్రదర్శించకూడదు.

**పరిధి దాటితే శిక్ష తప్పదు**
ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఎన్నికల నియ మావళిని ఉల్లంఘిస్తే శిక్షలు తప్పవు. క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నిబంధనల,ఉల్లంఘన తీవ్రతను బట్టి సర్వీస్ రూల్స్ ప్రకారం శాఖాపరమైన విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది. వేతన పెరుగుదల నిలిపివేయడం,పదోన్నతి నిలిపి వేయడం,కొన్ని సందర్భాల్లో ఉద్యోగం నుంచి తొలగించడం, నిర్బంధ పదవీ విరమణ చేయించడం జరుగుతుంది. అధికారి ఉద్దేశపూర్వకంగా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తే కేసులు నమోదుచేసి జైలుకు పంపే అవకాశం ఉంది.కొన్ని సందర్భాల్లో జరిమానాలు విధిస్తారు.

## నంగునూర్‌లో జోరుగా ప్రచారం



**సిద్దిపేట (నంగునూరు)నినాదం:** నంగునూర్ గ్రామ అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న అక్కాచెల్లెళ్లు యువకులు నాయకులు కత్తెర గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని చింతల కిష్టయ్య అన్నారు. నంగునూరు గ్రామంలో సంబద్ద కులాల అభివృద్ధికై గ్రామ అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చింతల కిష్టయ్య ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని గతంలో స్వల్ప తేడాతో ఓడిపోయానని ఈ సారి సబ్బండ వర్గాల ప్రజల ఆశిస్సులతో గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు కత్తెర గుర్తు పై ఓటు వేసి అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకున్నారు.

## మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

**అల్వాల్, డిసెంబర్ 10 (నినాదం):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మానవ హక్కుల కమిటీ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ ఓల్డ్ అల్వాల్‌లోని వారి కార్యాలయంలో మానవ హక్కుల దినోత్సవాన్ని గనంగా జరుపుకున్నారు.
మానవ హక్కుల చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ మీడియా సమావేశం లో మాట్లాడుతు, 10 డిసెంబర్ 1948 ఐక్యరాజ్య సమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసింది, అందుకే 10 డిసెంబర్ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు అని తెలిపారు. మానవ హక్కులకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించడానికి కోర్టులు తోపటు మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేసారు అని తెలిపారు, ఎక్కడైనా అన్యాయం జరిగితే



అది ప్రతిచోటా న్యాయానికి ముప్పు. అన్యాయం జరిగిన వారికి అండగా, వారి హక్కులను కాపాడటానికి కమిటీ

ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రజలు పోలీసుల నుండి లేదా ఇతర అధికారుల నుండి ఏవైనా సమస్యలను ఎదుర్కొంటున్నట్లయితే వారు మా మానవ హక్కుల కమిటీ సభ్యులలో ఎవరినైనా సంప్రదించవచ్చు, మీకు న్యాయం జరిగేల చూస్తాం అని డాక్టర్ ప్రదీప్ తేలిపారు.
సమావేశం లో పోషకుడు– అరుణోదయ నరహరి రావు, సలహాదారు– నర్సింగ్ రాజ్, న్యాయ సలహాదారు– కరుణాకర్, కార్యదర్శి– వజ్రం రితిష్ రాజ్, సంయుక్త కార్యదర్శి– గజానంద్ రాజ్, రాజ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ– విషు? వర్దన్ రెడ్డి, రాహుల్, ప్రెస్ సెక్రటరీ– హరీష్ శ్రీకృష?, శరణ్ కుమార్ స్వామి, కార్యాలయ కార్యదర్శి– దుర్గా ప్రసాద్, నిహారిక, రిపోర్టింగ్ ఆఫీసర్– నరేందర్, ప్రచార అధికారి– దయానంద్ రాజ్ పలుగొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో
# వైన్ షాపులు బంద్ మూడు విడతల్లో మద్యం నిషేధం

**పాలేరు డిసెంబరు10 (నినాదం) :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలపై అధికారులు కఠిన నిషేధం విధించారు.పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి ఉద్రిక్తతలు,అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. మొదటి విడత,డిసెంబర్ 9 నుంచి నిషేధం,డిసెంబర్ 11న జరగనున్న తొలి విడత ఎన్నికలకు సంబంధించి,డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి,పోలింగ్ ముగిసి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు తొలి విడత ప్రాంతాల్లోని అన్ని మద్యం దుకాణాలు,మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ,విడతలో,రాష్ట్రవ్యాప్తంగా 4,236 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది.

**రెండవ విడత:** డిసెంబర్ 12–14
డిసెంబర్ 14న జరిగే రెండవ విడత పోలింగ్ కోసం,డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14 ఫలితాలు వచ్చేంత వరకు,ఆయా గ్రామాల్లో మద్యం నిషేధం అమలు ఉంటుంది.

**మూడవ విడత:** డిసెంబర్ 15–17 మూడవ విడత ఎన్నికలు




డిసెంబర్17న,జరుగుతాయి దీని సంబంధించి,డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 17 ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు,ప్రాంతంలోని అన్ని వైన్ షాపులు,బార్లు పూర్తిగా మూసివేయాలని అధికారులు స్పష్టం చేశారు.
బార్లు,రెస్టారెంట్ల మీద కూడా ఆంక్షలు ఈ నిషేధం కేవలం వైన్ షాపులకే పరిమితం కాదు. బార్లు,మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు,ఈ నిషేధానికి లోబడి ఉంటాయని కలెక్టర్లు స్పష్టంగా తెలియజేశారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
ఎవరైనా దుకాణాలు దొంగచాటుగా మద్యం విక్రయించినా,లేదా నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు,హెచ్చరించారు. ఎన్నికల ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచినట్లు వెల్లడించారు. ఎన్నికలకు ఉత్సాహం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు, అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలతో గ్రామాల భవిష్యత్తు రూపుదిద్దుకోనుంది.
పోలింగ్ జరిగిన రోజే సాయంత్రం ఫలితాలను ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 10(నినాదం) :** ఎలాంటి ఇబ్బందులకు అవకాశం ఇవ్వకుండా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె గట్టుప్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల పంపిణీ, స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీకై ఆయా రూట్ల వారిగా ఏర్పాటు చేసిన టబుళ్ళు, స్టాచ్యుటరి, నాన్ స్టాట్యూచరి పేపర్లు, ఓటరు కంపార్ట్మెంట్ మెటీరియల్, ఇండెలిబుల్ ఇంక్, ఇతర సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీ.ఆర్ సీ అధికారులకు పలు సూచనలు చేస్తూ పిఒలు డైరీ జాగ్రత్తగా రాసేలా తెలియజేయాలని, అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్, చాలెంజ్ ఓట్ల విషయంపై ఇబ్బందులు లేకుండా జాగ్రత్త తీసుకో వాలని సూచించాలన్నారు. పోలింగ్ శాతాన్ని ప్రతి రెండు గంటలకు ఒకసారి టీ – పోల్ లో ఎలాంటి తప్పులు లేకుండా అప్లోడ్ చేయాలని సూచిం చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులతో ముందే సమన్వయం చేసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి ,తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలి

**బొజ్జగూడెం తండా కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ పార్వతి బాయి...**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** బొజ్జగూడెం గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు పోటాపోటీగా ప్రజలను కలుసుకుంటూ తమ అభ్యర్థిత్వానికి మద్దతు కోరుతున్నారు. గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత చురుకుదనం అందుకుంది.సర్పంచ్ అభ్యర్థి ధారావత్ పార్వతి బాయ్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు బలమైన మద్దతు ప్రకటించారు. బుధవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ గ్రామ ప్రజలను కలుసుకున్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల పార్వతి బాయ్ చూపుతున్న నిబద్ధతను వివరించి, గ్రామానికి మంచి సేవలు అందించగల నాయకురాలిగా ఆమెను గెలిపించాలని అభ్యర్థించారు.గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ, స్థానిక సమస్యలు, అవసరాలు, అభివృద్ధి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టేలా తన ప్రణాళిక ఉన్నట్లు పార్వతి బాయ్ తెలిపారు. ప్రజలు మంచి స్పందన చూపడంతో ప్రచారంలో ఉత్సాహం మరింత పెరిగింది.

## బిజెపి అభ్యర్థులను గెలిపించండి

**కోదాడ/అనంతగిరి (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని బిజెపి పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చింత కుంట్ల సతీష్ అన్నారు. మండలంలోని చిన్న పల్లి గ్రామంలో బుధవారం బిజెపి పార్టీ తరఫున ఎన్నికలలో నిలబడిన వార్డు మెంబర్ ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీతోనే గ్రామాలకు అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలకు నేరుగా అందజేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పారు.



# గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా..

**వెంకట్రాపురం గ్రామ సర్పంచ్‌అభ్యర్థి పెద్దిరెడ్డి సైదిరెడ్డి**

**కోదాడ/అనంతగిరి (నినాదం):** వెంకట్రాపురంగ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి సైదిరెడ్డి గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ఎన్నికల ప్రచారం ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి. అండదండలతో గ్రామంలోని ప్రతి సమస్యను నేరుగా పరిశీలించి, పరిష్కార దిశగా కృషి చేస్తానని చెప్పారు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా ప్రధాన లక్ష్యం అని సైదిరెడ్డి పేర్కొన్నారు.గ్రామంలో ప్రధానంగా ఎదురవుతున్న డంపింగ్ యార్డ్ సమస్యను ప్రాధాన్యంగా తీసుకొని శాశ్వత పరిష్కారం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.. గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీఆశీర్వాదం ఉంటే ఎమ్మెల్యే సహకారంతో వెంకటరాపురాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని సైదిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



## మల్కాజిగిరి నియోజకవర్గం జిహెచ్ఎంసి డివిజన్లను పునర్విభజన

**అల్వాల్, డిసెంబర్10 (నినాదం) :** జనాభా పెరుగుదల పట్టణ అభివృద్ధి ప్రజాసేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తేవడం లక్ష్యంగా మల్కాజ్గిరి నియోజకవర్గం లో 9 డివిజన్ లకుగాను 16 డివిజన్ లుగా నిర?యించారు. (క్ర,సంఖ్య.డి,పేరు.డి,నెంబర్) 1.ఈస్ట్ ఆనంద్ బాగ్180,2.మీర్జాలగూడ181, 3.గౌతమ్ నగర్182,4.మల్కాజిగిరి183, 5.బలరాం నగర్184,6.సఫిల్గుడా185, 7.మౌలాలి186,8.వినాయక్ నగర్187, 9.నేరేడ్మెట్188,10.యాప్రాల్189, 11.తుర్కపల్లి190,12.మచ్చ బొల్లారం191, 13.టెంపుల్ అల్వాల్192,14.వెంకటాపురం193, 15.భూదేవి నగర్194,16.కానాజీ గూడ195, మల్కాజిగిరి సర్కిల్..10 డివిజన్‌లు అల్వాల్ సర్కిల్..6 డివిజన్లు పునర్వి భజన చేపట్టారు.

## యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ రాధాకృష? కురుమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కుల సంఘ భవన నిర్మాణ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాల ఉనికికి, అభివృద్ధికి కృషిచేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో యాదవ సంఘం భవన నిర్మాణానికి, అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆజం, రాధాకృష? కురుమ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు మాణిక్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పండరి యాదవ్, సంయుక్త కార్యదర్శి శివ యాదవ్, కోశాధికారి విఠల్ యాదవ్, సలహాదారులు బీరప్ప యాదవ్, వినయ్ యాదవ్, యాదుల్ యాదవ్, తుకారాం యాదవ్, హనుమంతు యాదవ్, నాగేందర్ యాదవ్, సుభాష్ యాదవ్, రాజు యాదవ్, దశరథ్ యాదవ్,శ్రవణ్ యాదవ్, సంతోష్ యాదవ్, ప్రకాష్ యాదవ్, నర్సింహులు యాదవ్, సంఘ సభ్యులు, కులభాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పడ్డ మహాదేవ ప్రముఖు మేస్త్రి నగర్ సరిహద్దులపై ఉప కమిషనర్‌ను




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ నుండి నూతనంగా ఏర్పడిన మహాదేవపురం, రోడా మేస్త్రి నగర్, కు సంబంధించిన సరిహద్దుల కోసం కుతుబుల్లాపూర్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వివరణ తెలుసుకున్నారు. డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తో గాజులరామారం సంబంధించిన సరిహద్దులు తెలియ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, పుప్పల భాస్కర్, వారాల వినోద్, రుద్ర అశోక్, అడ్వకేట్ కమలాకర్, శివ నాయక్, జునైత్, రంజాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.


## సుభాష్ నగర్ డివిజన్ పేరును సాయిబాబా నగర్ డివిజన్ గా మార్చాలి

**డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన స్థానిక నేతలు**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ పేరును నూతనంగా విభజించిన డివిజన్ల లో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ ను సాయిబాబా నగర్ డివిజన్ గా మార్చాలని స్థానిక నేతలు డిప్యూటీ కమిషనర్ నరసింహ కు వినతి పత్రం అందజేశారు. జిహెచ్ఎంసి డివిజన్లను 150 నుండి 300 డివిజన్లకు పెంచిన సందర్భంగా సుభాష్ నగర్ డివిజన్ ను రెండు డివిజన్లుగా చేయడం జరిగిందని వాటిలో రామిరెడ్డి నగర్ ను నూతన డివిజన్, సుభాష్ నగర్ డివిజన్ గా విభజించారన్నారు. సుభాష్ నగర్ ప్రాంతమంతా రామిరెడ్డి నగర్ డివిజన్ లో కలిపారన్నారు. 292 సుభాష్ నగర్ డివిజన్ పేరును మార్చి సాయిబాబా నగర్ డివిజన్ గా మార్చాలని డిప్యూటీ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి బల్లెం, శ్యామ్, డి.గణపతి రావు, గోపాల్ ముదిరాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్10 (నినాదం) :** ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థి నక్క బంగారయ్య హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నా నని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు సహకరించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా గ్రామంలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రజల మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా, మంచి నీటి సమస్య, లైబ్రరీ, వెటర్నరీ, సబ్ సెంటర్ తదితర పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, నాపై నమ్మకం ఉంచి పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ

11 డిసెంబర్ 2025




# పంచాయతీ తొలి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం..

## ఉదయం 7 నుంచి పోలింగ్..
## 2 గంటల నుంచి కౌంటింగ్







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్10: (నినాదం):** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పా ట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గ్రామ ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లు, భయాం దోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 11న జరిగే తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేప థ్యంలో రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ఎన్నికలసామా గ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను బు ధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రా ల్లో ఉన్న బ్యాలెట్ పత్రాలు, బ్యాలె ట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రిని తనిఖీ చేసి ఎన్నికల విధులపై పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి విడతలో ఏడు మండలాల్లో స ర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనుండగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తయ్యాక ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు.పోలింగ్ సిబ్బంది ఓటర్లకు బ్యాలెట్ పత్రాల జారీ, పీవో డైరీ నిర్వహణ, ఫారమ్ ల నింపడం, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల సీలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై పూర్తి అవగా హన కలిగి ఉండాలనిఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాల్లోనే బస చేయాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగు తుందని, సున్నిత కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్త య్యే వరకు గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఏకగ్రీ వ గ్రామ పంచాయతీల్లో కూడా ఎన్నికల కోడ్ వర్తిస్తుందని పేర్కొ న్నారు.గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఎవరి ప్రభావానికి లోను కాకుండా నిర్భయంగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, కూర్చుండే సదుపా యాలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేప ట్టాలని అధికారులను ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నరసింహారావు, రఘు నాథపాలెం తహసీల్దారు శ్వేత, సం బంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీ అభ్యర్థులను గెలిపించండి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం) :** మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకుందామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు. నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరాల సుధాకర్ మాట్లాడారు. కులాలు, బంధుత్వాలకు అతీతంగా, ప్రలోభాలకు అతీతంగా, మనస్సాక్షిగా బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకుందామని పేర్కొన్నారు. జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న మనకు 42 శాతం రిజర్వేషన్లు రాబోతుండగా కొందరు అగ్రవర్ణాల వారు అడ్డుకున్నారని పేర్కొన్నారు. బీసీ లందరూ ఏకమైతే దాదాపు 70% పంచాయతీలను వశం చేసుకోవచ్చన్నారు. భవిష్యత్తులో దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలంటే ఈ పంచాయతీ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలన్నారు. ఈకార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, వాసం జయ, బసవ సాయి, బాలన్న, సురేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## థైరాయిడ్ చికిత్సలో ఆధునిక పద్ధతులు
## అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్

**మెడికవర్ ఆసుపత్రి జనరల్ సర్జన్ డా.మనోజ్**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం) :**ప్రస్తుత కాలంలో థైరాయిడ్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీవనశైలి మార్పులు, మానసిక ఒత్తిడి, హార్మోన్ అసమతుల్యత వల్ల మహిళలు, పురుషులు, యువతలో కూడా థైరాయిడ్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి జనరల్ సర్జన్ డా. మనోజ్ మాట్లాడుతూ థైరాయిడ్ గ్రంధి శరీరంలోని మెటబాలిజం, శక్తి వినియోగం, హార్మోన్ సమతుల్యాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ గ్రంధి మరీ ఎక్కువగా పనిచేసే "హైపర్ థైరాయిడిజం", తక్కువగా పనిచేసే "హైపో థైరాయిడిజం" అనే రెండు ప్రధాన రకాల సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. థైరాయిడ్ లక్షణాలు బరువులో వేగమైన మార్పులు, అలసట, నిస్సత్తువ, జుట్టు రాలడం, గుండె వేగం మారడం, మానసిక ఆందోళన, మెడ వద్ద వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.థైరాయిడ్ నిర్ధారణలో థైరాయిడ్ ప్రొఫైల్, అల్ట్రాసౌండ్, అవసరమైనప్పుడు ఫైన్ నీడిల్ బయాప్సీ వంటి పరీక్షలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే పేషెంట్లు పూర్తిగా కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో ఆధునిక డయాగ్నస్టిక్ సదుపాయాలు, నిపుణుల బృందం, మినిమల్ ఇన్వేసివ్ సర్జరీ టెక్నిక్స్ తో థైరాయిడ్ సంబంధిత చికిత్సలు అత్యంత విజయవంతంగా నిర్వహిస్తున్నామని డా. మనోజ్ అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, ఒత్తిడి నియంత్రణ, పర్యాయ పరీక్షలు వంటి చర్యలు థైరాయిడ్ సమస్యలు ముందస్తుగా నివారించడంలో ముఖ్యమని సూచించారు.

## ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం) :** ప్రమాదవశాత్తూ ఓ వ్యక్తి రైలు, ప్లాట్ ఫారం మధ్య పడిపోగా రైలు కదలడంతో మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. నిజామాబాద్ స్టేషన్ మేనేజర్ కిరణ్ కుమార్ ఇచ్చిన సమాచారం ప్రకారం ఓ గుర్తు తెలియని అందాజ 40-45 సంవత్సరాల వయసు గల పురుషుడు రైలు ఎక్కుతూ ప్రమాదవశాత్తూ ఫ్లాట్ ఫారం మధ్యలో నలిగిపోయి తీవ్ర గాయలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని గుర్తించుటకు ఎటువంటి ఆధారాలు లబించలేదని, మృతుని కుడి చేయికి మధ్య వేలు తెగి ఉందన్నారు. బ్లాక్ కలర్ ట్రాక్ ఫ్యాంట్, అప్పర్ ధరించి యున్నాడని, మృతుని గురించి వివరాలు తెలిసినచో రైల్వే హెడ్ కానిస్టేబుల్ హన్మండ్లు సెల్ నంబర్ 8712568440కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం)** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బుధవారం పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వనపర్తి మండలం అంజనగిరి గ్రామం నుండి 15మంది పి.శ్రీశైలం, బి.రమేష్, బి.శేషకిరణ్, పి.కిషోర్, పి.శేఖర్, పి.బాలయ్య, బి.నాగరాజు, బి.అంజి, పి.బీసయ్య, జానయ్య, కె.రవి, డాక్టర్ శివ, యాదగిరి, కె.భాను తదితరులు బీఆర్ఎస్ లో చేరారు.చందాపూర్ గ్రామం నుండి కాటమోని. శరత్, బర్ల శరత్, నాచనహల్లి తండా నుండి కిషన్, రాములు, భాష, సుజాత, గోపాల్ చేరారు. వీరికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీరిదిద్దడమే లక్ష్యం

**సర్పంచ్ అభ్యర్థి జాడి అచ్యుతం**



**ఖానాపురం డిసెంబర్ 10 ( నినాదం) :** ప్రజల భాగస్వామ్యంతో అధికార పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీరిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ (కాంగ్రెస్ ) అభ్యర్థి జాడి అచ్యుతం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మన ఊరు బిడ్డగా మీ ముందుకు వచ్చి అభ్యర్థిస్తున్నాను 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించండి. రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అశోక్ నగర్ లో యువత కోసం వ్యాయామశాల ఏర్పాటు, విజ్ఞాన్ని పెంపోందించే గ్రంథాలయం ఏర్పాటు , సీసీ రోడ్ల నిర్మాణం ,సైడ్ డ్రైనేజీల నిర్మాణం ,మినీ పంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అశోక్ నగర్ శివాలయం అభివృద్ధి ,ఆహ్లాదమైన పార్కు ఏర్పాటు ,ఇంటింటికి తాగునీటీ సౌకర్యం ,బతుకమ్మ స్థలం వద్ద శాశ్వత లైటింగ్ ,గ్రామంలో సోలార్ విద్యుత్ కు ప్రభుత్వం నుంచి ప్రోత్సహాం, స్మశాన వాటిక స్థలం హద్దులు గుర్తించి అన్ని వసతులతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం , అభివృద్ధి కమిటితో సమస్యలను పరిష్కారించడం ,యువత ,మహిళలు ,ప్రజల సహాకారంతో గ్రామాన్ని అదర్శ గ్రామంగా తీర్చిదిద్ధుతానని తెలిపారు. సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

## జనరల్ స్థానాలలో పోటీ చేస్తున్న
## బీసీ అభ్యర్థులను గెలిపించండి

**బీసీ పొలిటికల్ జెఏసి ఛైర్మన్**

**డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 10 (నినాదం)** ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుదవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించడంతో బీసీలు రాజకీయంగా చాలా నష్టపోతున్నారని, అందుకే జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని కోరారు.ప్రస్తుతం శీతాకాల పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా..

**• డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** సమాజంలో మానవ హక్కులకు భంగం కలిగితే, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పౌరుడు నైతిక విలువల తో జీవించి మానవ హక్కుల రక్షణలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉంది. అప్పుడే సమాజంలో ప్రతి పౌరుడు తమ హక్కులను స్వేచ్ఛగా పొందగలరు. విద్య హక్కు కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు, భద్రత కోసం మహిళలు పోరాడుతున్నారు, . రాబోయే రోజుల్లో శాంతి భద్రతల విషయంలో తెలంగాణ పోలీసులు మరింత సమగ్రవంతంగా పనిచేసి రాష్ట్రానికి పేరు తీసుకురావాలి అన్నారు. పోలీస్అనంతరం సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లును ప్రభుత్వం నియమించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వికాస సమితి జిల్లా అధ్యక్షులు శివ, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సైదులు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే
## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ**

**సభ్యులు మట్టిపల్లి సైదులు**



**కోదాడ/ మోతే( నినాదం):** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మూడవ వార్డు సిపిఎం అభ్యర్థి కిన్నెర పోతయ్య ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమాగ్రాభివృద్ధి లక్ష్యంగా సిపిఎం ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. డబ్బు, మద్యం ప్రభావానికి ప్రజలు గురి కాకుండా నిత్యం ప్రజా సంస్థల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కిన్నెర పోతయ్య గత 20 సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తూ రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. అవినీతి లేని పరిపాలన జరగాలంటే అది కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ మూడవ వార్డు అభ్యర్థి కిన్నెర పోతయ్య గ్యాస్ పొయ్యి గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి బూడిద లింగయ్య, మూడవ వార్డు అభ్యర్థి కిన్నెర పోతయ్య, నాయకులు సామ రామ్ రెడ్డి, బూడిద మల్లయ్య, బుర్రాజు పద్మ, తాళ్ల పెల్లి సత్యనారాయణ, మట్టి పెల్లి కాశీం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ
## నుంచి ఇద్దరు సస్పెండ్..

**మహాముత్తారం, డిసెంబర్ 10(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ నాయకులను పార్టీ అదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మార్క రాముగౌడ్, యూత్ అధ్యక్షుడు జాటోత్ జైపాల్ నాయక్ తెలిపారు.పార్టీ విధానాలకు వ్యతిరేకంగా, పార్టీకి ద్రోహం,నష్టం కలిగించే విదంగా ప్రవర్తిస్తూ.పార్టీ ఆదేశాలను పాటించకుండా పార్టీలో కొనసాగుతున్న మహాముత్తారం మండలం రేగులగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు జాతోత్ కిరణ్, స్తంభంపల్లి (పీపీ) బీఆర్ఎస్ నాయకుడు మెరుగు సడవలిని అధిష్టానం సూచన మేరకు పార్టీనుండి బహిష్కరించడం జరిగిందని వారు తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన ఒకటవ
## వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి



**మల్హర్ డిసెంబర్ 10 (నినాదం):** స్థానిక పంచాయతీ సంస్థల ఎన్నికలకు సంబంధించిన మల్హర్ మండలం పెద్దతుండ్ల గ్రామం లో ఒకటవ వార్డు లో వార్డు మెంబర్ గా బండ విష్ణువర్ధన్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్, మాట్లాడుతూ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీనుబాబు, ఆదేశాల మేరకు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ, తన వార్డు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, వార్డులోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు.

## మల్లారం సర్పంచ్ అభ్యర్థిగా
## బరిలోకి సుంకు రాము



**మల్హర్ డిసెంబర్ 10 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం అభివృద్ధి చేస్త ఆశీర్వదించండి మల్లారం గ్రామానికి చెందిన సుంకు రాము, పేద కుటుంబలో పుట్టిన వ్యకిగా అందరి ప్రజల అభిమానాలు పొందిన వ్యక్తిగా మంచి ఆదరణ పొందరూ గ్రామం లో సర్పంచ్ గా గెలిపించండి గ్రామం లో ఉన్న అన్ని సమస్యలకు పరిష్కరిస్తా మరియు అభివృద్ధి చేస్తా అని మాట ఇస్తున్నాను నిరుపేద బిడ్డ నైనా నన్ను ఆశీర్వదించి,పర్సు గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను.

## చెప్పిన హామీలు నెరవేర్చకపోతే రాజీనామా చేస్తా..

**• వాయిల సింగారం కాంగ్రెస్ పార్టీ**

**బలపరిచిన అభ్యర్థి నందిగామ శ్రీనివాస్**

**కోదాడ/అనంతగిరి(నినాదం):** అనంతగిరి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది... అభ్యర్థులు గ్రామాలలో మేనిఫెస్టో వాగ్దానాలతో ప్రజలను ఆకర్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు... మరి కొంతమంది అవసరమైతే చెప్పిన హామీలను నెరవేర్చకపోతే రాజీనామాలు చేసిందికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు... అనంతగిరి మండలం వాయిల సింగారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నందిగామ శ్రీనివాసులు తన ప్రచారంలో భాగంగా మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేరుస్తానని ఒకవేళ హామీలు నెరవేర్చకపోతే రెండున్నర ఇండ్లలో రెఫరండం పెట్టీ రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు... గ్రామానికి సేవ చేసేందుకే గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలను సైతం వదులుకొని రాజకీయాల్లోకి వచ్చానని ప్రజలు ఆశీర్వదించాలంటూ ఆయన పేర్కొన్నారు. కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు అందరూ రిమోట్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు..

